# జీవితం

## కథల సంపుటి



చలపాక ప్రకాష్

# జీవితం

కథాసంపుటి

చలపాక ప్రకాష్

పొట్టిశ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం వారి ఆర్థిక సహాయంతో ప్రచురణ

# Jeevitham

(Collection Of Short Stories in Telugu)

by

## Chalapaka Prakash

First Edition: **December 2014**

Copies: 1000

© **Author**

Price. Rs.**80/-**

Cover Design: **Kalasagar**

Dtp: **Ramya bharathi, Vijayawada**

For Copies:- **Chalapaka Prakash**
P.B.No.5, D.no.11-57/1-32,
J.R.Complex, 2nd floor, Rajaka Street,
**VIJAYAWADA-520 001**
Cell: 9247475975: 9494055824
e-mail: chalapaka@gmail.com
chalapaka_prakash@yahoo.co.in
http/facebook.com/chalapaka.prakash
http/google.com/+chalapakaprakash
http/twitter.com/chalapakap
&
**Visalaandhra Book House** all Branches
&
**Online: www.avkf.org & www.kinige.com**

Printed : **Rainbow Graphics,** vijayawada-2

# ఏ పుటలో ఏ కథ...?

## జీవితానికి ఒక వైపు


1. ప్రళయం ............ 10
2. మరోజన్మ ............ 18
3. '3-జి' మహిమ ............ 25
4. బుల్లి భూతం ............ 30
5. గుర్తింపు ............ 36
6. అభినందన ............ 44
7. శిక్ష ............ 51


## జీవితానికి మరో వైపు


8. గోరంత- కొండంత ............ 62
9. భలే వ్యాపారం ............ 69
10. మానవుడి 'అతి'తెలివి ............ 72
11. ఫ్యామిలీ ప్యాక్ ............ 76
12. సంతోషానికి తాళం? ............ 81
13. మంచిదొంగ ............ 89
14. మాయం ............ 96
15. తర'గని' ముద్ద ............ 102
16. అమృతాన్ని మించిన రుచి?!! ............ 106


ప్రళయం

"బెజవాడకి ఈ రాత్రి కాళరాత్రి కానున్నదా?... విజయవాడ నగరం జలదిగ్బంధంలో కూరుకుపోయి... జలప్రళయంతో జలసమాధి కానున్నదా?... చరిత్రలో బ్రహ్మంగారు చెప్పినట్లు కృష్ణమ్మ, ఇంద్రకీలాద్రిపైనున్న దుర్గమ్మ నత్తును తాకనున్నదా?... ఈనాటి పరిస్థితిని చూస్తే అవుననే అనిపిస్తున్నది...వివరాలలోకెళితే–

దేశంలో కుండపోతగా కురుస్తున్న వర్షాలదాటికి కృష్ణానది ఎగువప్రాంతాలలో కురిసిన భారీ వర్షాల కారణంగా వరద ఉధృతి భారీగా ఉంది. దీని ప్రభావంగా మన రాష్ట్రంలోని శ్రీశైల జలాశయానికి ఇంతవరకు చరిత్రలో కనివిని ఎరుగని రీతిలో భారీ వరద ప్రవహిస్తోంది. దీని ఉధృతి ఎలా ఉందంటే.. నిన్న రాత్రి అతి ప్రమాదకరమైన పరిస్థితిలో ప్రకటించే ఒకటో నెంబరు ప్రమాద హెచ్చరిక ప్రకటించారు. ఇప్పుడు ఆ ఒకటో నెంబరు ప్రమాదహెచ్చరిక స్థాయి దాటిపోయి, డ్యాము మునిగిపోయి పైనుండీ నీరు దిగువకు కారడం... మా మాటలకు ఊతమిచ్చినట్లైంది.

ఒకపక్క ఎగువనుండి వస్తున్న వరదకు తోడు మరొకపక్క రాష్ట్రంలోను భారీ కుంభవృష్టి కారణంగా ఇప్పటికే నాగార్జునసాగర్ డ్యామ్ గేట్లు అన్నీ ఎత్తివేయడం... దిగువనున్న విజయవాడ ప్రకాశం బ్యారేజికి మాటలకు చెప్పలేనంత భారీ వరద చేరి, ఇప్పటికే నగరంలో లోతట్టు ప్రాంతాలన్నీ జలదిగ్బంధంలో కూరుకుపోయాయి. అసలే 'గోరుచుట్టుతో బాధపడుతుంటే దానిమీద రోకలిపోటు' అన్న చందంగా ఇప్పుడు శ్రీశైల జలాశయానికి జరిగిన పెనుముప్పు కారణంగా ఈ రాత్రి విజయవాడకు కాళరాత్రే అవుతోంది. బెజవాడ నగరం తిరిగి తెల్లారడం చూస్తుందో లేదో నిపుణులు సైతం చెప్పలేని నిశ్శహాయ స్థితి నెలకొంది. ఎంత టెక్నాలజీ పెరిగినా, సైన్స్ పరంగా మానవుడు ఎన్ని విజయాలు అధిరోహించినా..ప్రకృతి విలయతాండవం ముందు దిగదుడుపే అనే విధంగా.. నేడు చూస్తూ చూస్తూ విజయవాడ నగర ఆనవాళ్ళు లేకుండా తుడిచిపెట్టుకుపోయేందుకు మనమంతా సాక్షిభూతులం కానున్నాం" ఇది టివి ఫైన్ ఛానెల్‌లో వస్తున్న వార్తల ప్రవాహం.

రాష్ట్ర ప్రజలే కాదు.. ఈ వార్తలకు ప్రపంచ తెలుగు ప్రజలంతా తమ పనులన్నీ గాలి కొదిలేసి టివిల ముందు అంకితమయ్యిపోయేరు. మనది అసలే పుణ్యభూమి.. కర్మభూమి. అనునిత్యం ఆధ్యాత్మిక చింతనలో పై చేయిగా నిలిచి, గుళ్ళూ గోపురాలతో.. అపారమైన దైవభక్తితో అలరారే అద్భుతమైన పవిత్రభూమి మనది. కనుకనే ఎప్పుడో ఎక్కడో పురాణాదికాలరచనలో.. "కృష్ణానది జలప్రళయం సృష్టించి బెజవాడ నగరంలో అంతెత్తునున్న ఇంద్రకీలాద్రిపై కొలువైవున్న కనకదుర్గమ్మ ముక్కుపుడక (నత్తు)ను తాకుతుందని.. అప్పుడు నగరాన్ని జలప్రళయం చెలరేగి ముంచెత్తి... అధిక సంఖ్యలో ధన, మాన, ప్రాణ, ఆస్తి నష్టం జరుగుతుందని" అందరూ బాహటంగా చెప్పుకునే విషయం.

అది ఇప్పుడు నిజం అవుతుందని.. తమ కళ్ళతో ఆ విచిత్రం చూసే అదృష్టం తమకు దక్కుతుందని కొందరు టీవిలకు అతుక్కుపోతే.. మరికొందరు విజయవాడలోవున్న తమవాళ్ళ పరిస్థితి ఎలా ఉందో ఎప్పటికప్పుడు తెల్సుకునేందుకు టీవీలను అంటిపెట్టుకుపోయేరు.

ట్రీంగ్..ట్రీంగ్! ట్రీంగ్..ట్రీంగ్....!!

ల్యాండ్‌ఫోన్ అదే పనిగా రింగవ్వటంతో రంగారావుగారు ఫోన్ ఎత్తి రిసీవర్ అందుకున్నారు.

"హలో!"

"హలో నాన్నగారు! నేను, సునీతని..."

"ఏవమ్మా.. అల్లుడుగారూ..మనవలు అందరూ బాగున్నారా!" పలకరించారు హైదరాబాద్‌లో మెట్టినింట ఉంటున్న తన కూతురైన సునీతని.

"మేమంతా బాగానే ఉన్నము గానీ, మీకక్కడ ఎలా ఉంది?... విజయవాడ నగరమంతా జలమయమైపోయిందని టివీలలో ఒకటే చూపిస్తున్నారు. ఇంకేదో ఉపద్రవం ముంచుకొస్తుందని ఒకటే హడలుగొట్టేస్తున్నారు..."

"నేనూ అదే చూస్తున్నానమ్మా!.. కానీ మాకిక్కిడ వాళ్ళు చూపిస్తున్నంత ఇదిగా లేదు.. ఎదో పల్లపు ప్రాంతాలలో రోడ్లు కాసింత మునిగాయంతే" చెప్పారాయన.

"అదేంటి నాన్నగారు! అదేదో రామలింగేశ్వరనగరంట. మొత్తం మునిగిపోయిందని చూపిస్తుంటేనూ.." అంది సునీత అయోమయంగా ఎవరి మాట నమ్మాలో అర్థంకాక.

"ఇప్పుడున్న రామలింగేశ్వరనగర్ స్థలం కృష్ణానది పరివాహక ప్రాంతంలోని అంతర్భాగమే! దానిని ఆక్రమించేస్తే నది మాత్రం ఏం చేస్తుంది దాని స్థలంలోకొస్తే ముంచెయ్యక" అసలు విషయం చెప్పారు రంగారావు.

"విజయవాడ జలదిగ్భందమైపోతోందని అంటున్నారు. పోనీ.. రాత్రికి బయలుదేరి మా ఊరొచ్చెయ్యండి" అర్థింపుగా అంది సునీత.

"ఇప్పుడికిప్పుడు ఉన్నపళంగా ఇంటిని వదిలేసి ఎలా రాగలం? ఏం ఫర్వాలేదులేమ్మా.. మా తాతల కాలంనుండి ఈ నగరంలోనే ఉంటున్నాం.. ఇలా కృష్ణానది పొంగి ఊరిని ముంచెత్తి తుడుచుపెట్టుకుపోయేంతగా మేమెక్కడా వినలేదు!" ధైర్యంగా చెప్పారాయన.

తాను నమ్మిన దానిని తు.చ తప్పకుండా పాటించే తన తండ్రి పంతం ఆమెకు తెలుసు కనుక ఆయనని మనసు నొప్పించక "పోనీ ఎందుకైనా మంచిది కొండమీదున్న మన బంధువులింట్లో ఈ ఒక్కరోజు తలదాచుకోండి" సలహా ఇచ్చింది చేసేదేమిలేక.

"నువ్వన్నట్లు ఏదైన ఉపద్రవం జరుగుతుందని అనిపిస్తే అలాగే చేస్తానులే" అని అభయమిచ్చి ఫోను పెట్టాసారాయన.

అంతలో ఇంటిముందు కారు ఆగిన చప్పుడైతే బయటకొచ్చి చూసారు, ఈ సమయంలో తమింటికి ఎవరొచ్చారా అనే ధోరణితో.

తన పెద్దకోడలు, పిల్లలు కార్లో లగేజి పెడుతూ కనిపించడంతో ఆయన తెల్లబోయారు. ఇంతలో తన పెద్దకుమారుడు తండ్రికి ఎదురొచ్చి "నాన్నగారూ! శ్రీశైలం వెళుతున్నాం. ఎల్లుండుదయం మళ్ళీ వస్తాం" చెప్పాడు.

"ఇదేమిట్రా! ఒకపక్క వర్షం, మరోపక్క రోడ్లు నీటితో మునిగిపోయి ఎప్పుడెక్కడ ఎలా ఉంటుందో తెలియని ఇటువంటి పరిస్థితుల్లో హఠాత్తుగా ఈ శ్రీశైలం ప్రయాణమేమిట్రా" బాధతో నిలదీసారు కొడుకుని.

"శ్రీశైలం డ్యామ్ మరికొద్ది గంటల్లో కూలిపోయి మన విజయవాడ నగరాన్ని ముంచెత్తేస్తుందటగా. మా మామగారు చెప్పారు. శ్రీశైలం ఎత్తులో ఉంటుందటగా. డ్యామ్ కూలినా అక్కడేమీ కాదట. అందుకే ఈ హఠాత్ ప్రయాణం" చెప్పాడతను.

"సరే కానీ, మీ మామగారు చెప్పారంటున్నావు కదా! అన్ని బాగోగులు ఆయనకు తెలుసులే" అని సర్దిచెప్పుకున్నారాయన. ఒకపక్క తమని ఒదిలేసి, తానూ తన పిల్లలు బాగోగులే చూసుకుంటున్నాడన్న బాధ మనస్సును చివుక్కుమనిపించినా.

"అదేంటండీ! పెద్దాడు మనల్ని ఒదిలేసి తమ రక్షణ తాము చూసుకుంటుంటే.. ఏమనకుండా అలా పంపించేస్తున్నారేమిటీ?" భర్తని నిలదీసింది రంగారవు భార్య సుజాతమ్మ.

"ఏం చేస్తామే! అది వాడికుండాలి. అయినా వాడు మనమాట ఎప్పుడు విన్నాడు కనక, ఎప్పుడూ తన మామగారి మాట తు.చ తప్పకుండా పాటించడమే గానీ, మన కష్టాలు, సుఖాలు ఎప్పుడు పట్టించుకున్నాడనీ... అయినా.. ఒకవేళ ఆ వచ్చే ఉపద్రవమేదో వస్తే కనీసం మన వంశంలో ఎవరో ఒకరు మిగిలుండాలి కదా! వాళ్ళనన్నా హాయిగా ఉండనీ" సర్ది చెప్పారు పెద్దతరహా ధోరణిలో.

"అవునూ.. చిన్నోడేడి అసలు కనబడలేదు" అడిగారు తన భార్యని రంగారావుగారు.

"వాడి బెడ్‌రూంలో టివి చూస్తున్నాడు" చెప్పిందావిడ.

"ఒరే చిన్నా" గట్టిగా పిలిచారాయన పక్క పోర్షన్‌లో ఉంటున్న తన చిన్న కొడుకుని.

"వస్తున్నా నాన్నగారూ!" బదులిచ్చాడు ఆయన చిన్న కొడుకు.

"టివి చూస్తున్నావు కదా! రాత్రికి రాత్రే మన విజయవాడ నగరం జలప్రళయంలో చిక్కుకుపోతుందని టీవీలు కోడై కూస్తున్నాయి కదా!.. మీ అన్నయ్య వాళ్ళేమో శ్రీశైలం వెళ్ళారు కదా! మీరు కూడా ఎక్కడికైనా వెళ్ళి తలదాచుకోండిరా" ఇంటి బాగోగులు చూసే పెద్దగా తన నిర్ణయాన్ని చెప్పారు.

దాటికి కరెంటు కూడా మాటి మాటికి పోతోంది. ఆ కటిక చీకటిలో గడప దాటి బయటకి రావాలంటే ఎంత ధైర్యవంతుడు అయినా సాహసించనంత భయంకర వాతావరణం అలుముకుంది. ఆ కటిక చీకటిలో ఆ వృద్ధ దంపతులిద్దరే బితుకు బితుకు మంటూ కాలం వెళ్ళదీస్తున్నారు. సమయం గడుస్తోంది. ఆ భయంకర వాతావరణంలో వాళ్ళకి కంటికి నిద్రే రావడంలేదు. కరెంటు వస్తోంది, మళ్ళీ పోతోంది. కరెంటు వచ్చిన సమయంలో రంగారావుగారు టీవి పెట్టుకు చూస్తున్నారు ఎప్పటికప్పుడు వరద పరిస్థితి ఎలా ఉందోనని తెలుసుకుంటున్నారు. ఏ టీవి ఛానెల్ మార్చినా వరద ఉధృతి గురించే వార్తలు. జల ప్రళయం చిందించే వినాశనం గురించే గానీ, ఏ టీవి ఛానలూ ఆశావహంగా, మనిషికి ధైర్యమిచ్చేవి.. జాగ్రత్తలు సూచించే వార్తలు చెప్పేవి ఏవీ లేవు. బ్రేకింగ్ న్యూస్ అంటూ చిన్నదానిని, భూతద్దంలో చూపించిందే మళ్ళీ చూపించి మనిషిని మరింత భయభ్రాంతులకు గురిచేసేవే గాని, రక్షించే మార్గాలు సూచించేవి ఏవీ లేవు. ఏ ఛానల్‌కు ఆఛానెల్ తమ రేటింగ్ పెంచుకొనే ధోరణిలో, ఈ న్యూస్ తామే ముందు అందించామని... ఎక్స్‌క్లూజీవ్ న్యూసులే గానీ.. మరో ఊసులే లేని విధంగా ప్రసారం చేసేస్తున్నాయి.

సమయం అర్ధరాత్రి రెండయ్యింది.

ఒక ఛానెల్‌లో బ్రేకింగ్ న్యూస్ పడింది. శ్రీశైలం డ్యామ్‌లో రెండు గేట్లుపై దిమ్మలు పగిలిపోయి వరద నీరు తోసుకువచ్చేస్తోందని ... మిగతావి కూడా మరికొన్ని గడియల్లో ఏం జరుగుతుందో కూడా చెప్పలేని అనిశ్చిత పరిస్థితుల్లో రాష్ట్రప్రభుత్వం నిమ్మకు నీరెత్తకుండా చూస్తూ ఉందని" దుమ్మెత్తిపోస్తున్నాయి. టీవీలో మాటిమాటికీ పగిలిన డ్యామ్ దిమ్మల్ని.. వాటిపైనుండి దూసుకొస్తున్న వరద ఉధృతిని క్లోజప్‌లో చూపిస్తున్నారు.

అంతే! ఆ వార్తని చూస్తున్న రంగారావుగారు ఛాతీని పట్టుకొని ఉన్న పళంగా కుప్పకూలిపోయారు.

అది చూసిన ఆయన భార్య "ఏమైందండి" అని కంగారుపడుతూ ఆయన దగ్గరకు వచ్చింది. అప్పటికప్పుడు ఏమి చెయ్యాలో ఆమెకు పాలుపోలేదు. ఇంతకు ముందెప్పుడూ ఆయనకు ఈ విధంగా నొప్పి వచ్చిన పరిస్థితే లేదు. మరి ఇది

ఇప్పుడెందుకొచ్చిందో అమెకు అర్థం కాలేదు. తీరా అర్థమయ్యేసరికి ఛాతి పట్టుకొని ఏదో చెప్పడానికి ప్రయత్నిస్తున్న ఆయన గుండెలపై చేతితో మర్దన చేసే ప్రక్రియ మొదలుపెట్టింది. చుట్టుపక్కల ఇళ్ళల్లోని వారిని పిలిచి సహాయం పొందుదామంటే ఆ ఇళ్లల్లో ఎవ్వరూ లేరాయే. రోడ్లు నడుములోతు నీటితో మునిగిపోయి ఉన్నాయి. అలాంటప్పుడు ఏ ఆసుపత్రికి తీసుకెళ్ళడానికైనా ఏ వాహనం అందుబాటులో ఉంటుంది? ఒకవేళ పిల్లల్లో ఎవరొకరున్నా ఏ కారులోనో, మనిషి మనిషి సహాయంతో ఎలాగోలా ఎక్కడికో అక్కడికి తీసుకుపోయేది. ఇప్పుడు తనకు సహాయపడేవాళ్ళు ఒక్కళ్ళంటే ఒక్కళ్ళు కూడా లేరు? ఇప్పుడెలా భగవంతుడా ఈయన్ని కాపాడటం? అనుకుంటూ గట్టిగా "ఏమండి.. ఏమండి" అంటూ ఏడవటం తప్పించి మరేమీ చెయ్యలేని నిస్సహాయస్థితిలో ఉండిపోయిందామె.

❀❀❀

తెల్లారింది. ఎప్పటిలాగే వర్షంతో పాటు వర్షపు నీరంతా కాలువల్లోకి వెళ్ళిపోయాయి. సూర్యుడు మబ్బుల్ని చీల్చుకుంటూ నేనున్నానంటూ ఎప్పటిలాగే బయటకు రావడం మొదలుపెట్టాడు. రోడ్ల మీద జన సంచారం ఎప్పటిలాగే ప్రారంభమైంది. వాహనాలు తిరుగుతున్నాయి. పక్షులు ఎగురుతున్నాయ్! మనుషులూ ఎవరి పనుల్లోకి వాళ్ళు పోతున్నారు. కానీ రంగారావు గారే... రాత్రి కుప్పకూలిన వాళ్లు మళ్ళీ లేచి నించోలేదు. నిలుచున్నదల్లా... చావు పందిరి కోసం నాలుగు కర్రలు,... నిర్జీవమైన ఆయన దేహాన్ని మోసుకుపోయేందుకు నలుగురు మనుషులు... చావు మేళం వాళ్ళు.. వాళ్ళు.. వీళ్ళు అందరూ.. అందరూ నిల్చున్నారు. నిల్చునే ఉన్నారు.

ఎందుకంటే– పడిపోతున్నప్పుడు పట్టుకొని ఆపి ఆసరాగా నిలవలేక పోయామనే దిగులుతో.. పట్టరాని ఏడుపుతో..

'అవును! ఇంతకీ.. రంగారావుగారి ఈ దుస్థితికి కారణం..?!! ప్రకృతి చిందించిన విలయతాండవమా? ముంచెత్తిన జలప్రళయమా? క్షణ క్షణం టీవిలు సృష్టించి.. భూతద్ధంలో క్లోజప్‌గా చూపించే 'బ్రేకింగ్ న్యూస్' మహిమా? కారణం ఏమిటి? దీనికెవరు బాధ్యులు!!?' ఇప్పుడు దీనిగురించే చర్చంతా! ✪

**('ఆదివారం ఆంధ్రభూమి' 6 ఏప్రిల్ 2014 సంచికలో ప్రచురితం)**

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Jeevitham**

* * *